ప్రజాశక్తి

ఆదివారం 16 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







పేనుబంక సోకిన మామిడి చెట్టు, నల్లగామారిన పూత (ఇన్‌సెట్‌లో)

మామిడికి 'పేను బంక'

- రాలుతున్న పూత,పిందె
- కాపును కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు
- రైతులపై అదనపు భారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొత్త,కొత్త తెగుళ్లతో మామిడి రైతులు తల్లడిల్లి పోతున్నారు. వాతావరణం అనుకూలించక పోవడం, కొత్త.కొత్త తెగులు రావడంతో ఏమి చేయాలో పాలు పోక లబోదిబో మంటున్నారు. నిన్నటి వరకూ మామిడి చెట్లకు పూత రాకపోవడంతో రైతులు ఆందోళన గురయ్యారు. ఇప్పుడు ఆ పూత పిందెను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పేనుబంక సోకడంతో దాని నివారణకు రకరకాల మందులు పిచికారీ చేస్తున్నారు. ఉలవపాడు గుడ్లూరు శింగరాయకొండ జరుగుమల్లి, టంగుటూరు మండలాల్లో సుమారు 30 వేల ఎకరాలకు పైగా మామిడి తోటలు సాగవుతున్నాయి. ప్రస్తుతం మామిడి చెట్లకు పేను బంక ఆశిస్తుంది. దాని నివారణకు రకరకాల మందులు వినియోగిస్తున్నారు. రోజురోజుకు మారుతున్న వాతావరణం కారణంగా మామిడి తోటల పరిస్థితి ▶ 2లో

కుదింపు జాబితాలో 'దిండి'

- ఆక్వా పార్క్‌కు రూ.188 కోట్ల నుంచి రూ.88 కోట్లకు పరిమితం
- పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో ?

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

నత్తకు నడక నేర్పుతున్నట్లుగా ఉంది బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం మండలం దిండి వద్ద 280 ఎకరాల్లో నిర్మించాల్సిన ఆక్వా పార్కు పరిస్థితి. దిండి వద్ద ఆక్వా పార్కు నిర్మాణం కోసం కేంద్రం 2020 డిసెంబరు నెలలో అనుమతులు మంజూరు చేసింది. స్థల సేకరణలో జరిగిన జాప్యం, అప్పటి పాలకులు పట్టించుకోని కారణంగా నిధులు వృథా అయ్యాయి. జిల్లా ఏర్పడిన అనంతరం ఈ ఆక్వా పార్కు పై దృష్టి పెట్టారు. 2022 డిసెంబరులో పార్కు కోసం 280 ఎకరాలు కేటాయించారు. 2023 మేనెలలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ పర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అయితే పనులు ముందుకు సాగిన పరిస్థితి లేదు.రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆక్వా పార్కు నిర్మాణ వ్యయాన్ని రూ.188 కోట్ల నుంచి రూ.88 కోట్లకు కుదించారు. సవరించిన అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

నూతనంగా ఏర్పాటు చేసిన బాపట్ల జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు పరిశ్రమల ఏర్పాటుకు గత వైసిపి ప్రభుత్వ హయాంలో శ్రీకారం చుట్టారు. ప్రతిపాదనలు, ప్రకటనలు, శంకుస్థాపనలు తప్ప నిధులు మంజూరు చేయని కారణంగా జిల్లా ఏర్పడి మూడేళ్ళు గడిచినా చెప్పుకో తగ్గ రీతిలో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టిన దాఖలాలు లేవు.ప్రధానంగా ఆక్వా రంగానికి మరింత చేయూతను ఇవ్వడం ద్వారా ఆక్వా రైతులకు మేలు కలిగే పథకాలను అందుబాటులోకి తేవాలని భావించారు. అందులో భాగంగా నిజాంపట్నం మండలం దిండి వద్ద 280 ఎకరాల్లో ఆక్వా పార్కును ఏర్పాటుకు ప్రతి పాదనలు రూపొందించారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన ద్వారా నిర్మించే ఈ పార్కు ద్వారా పీతలు, పండుగప్పలు, రొయ్యల హేచరీలు, రంగుల అలంకరణ చేపలు, సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ కేంద్రం, నీటిశుద్ధి కేంద్రం నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు.

బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం, నిజాంపట్నం, రేపల్లె, భట్టిప్రోలు, నగరం తదితర ప్రాంతాల్లో దాదాపు 25 వేల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. జిల్లాలో వెనామి రకం సాగు అధికంగా ఉంది. వెనామి, టైగర్ రొయ్యలు, పీతలు, పండుగప్పల సీడ్‌ను రైతులు తమిళనాడు, పుదుచ్చేరిని తెచ్చుకుంటున్నారు. దీంతో రవాణా వ్యయం పెరిగి రైతులపై అధిక భారం పడుతుంది. రొయ్యలు, చేపలు ,పీతల పంట చేతికి వచ్చాక రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేసి ఇక్కడ నుంచి చెన్నై, కృష్ణపట్నం,కాకినాడ తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ ప్రాసెసింగ్ చేసి ఎగుమతులు చేస్తున్నారు. ఈ క్రమంలో దిండి ప్రాంతంలో ఆక్వా పార్కు ఏర్పాటు ద్వారా స్థానికంగా సీడ్ దొరకడంతో పాటు, ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయ, రైతులకు కూడా తక్కువ ధరలకే సీడ్ లభిస్తుందని భావించారు. పార్కు ఆక్వా సాగు ▶ 2లో



ఆక్వా పార్కు ప్రతిపాదిత ప్రాంతం

రాష్ట్రాభివృద్ధే ధ్యేయం

- పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- మంత్రి డాక్టర్ స్వామి
- కొండపిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కొండపిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి స్వామి స్వామి పాల్గొని ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ స్వర్ణాంధ్ర -2047పై దష్టి సారించినట్లు తెలిపారు. ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పల్లె సీమను అభివద్ధికి ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి గ్రామా సభలు నిర్వహించి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కూటమి పాలనలో అభివద్ధి వైపు దూసుకెళ్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో గ్రామాల్లో చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు దర్శనమిచ్చేవని, నేడు పంచాయతీల ద్వారా గ్రామాల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తు న్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి నెలా మూడో శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు స్వచ్ఛందంగా పరిసరాలు శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని నిషేదిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం అనే నినాదాన్ని ప్రజలంతా పాటించాలన్నారు. క్లీన్ కొండపి లక్ష్యంతో కొండపి ప్రజలంతా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో 2029 నాటికి అందరికీ గహనిర్మాణం అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహనిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి,బీసీ లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్‌టి లబ్దిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జాళ్లపాలెం రోడ్డులో డంప్ చేసిన చెత్తను పరిశీలించారు. మంత్రి ప్రొకెయిన్ ద్వారా చెత్తను ట్రాక్టర్‌లో లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఒ వెంకట నాయుడు, మండల ప్రత్యేక అధికారి, గహ నిర్మాణ శాఖ పీడీ శ్రీనివాస ప్రసాద్, తహాశీల్దార్ మురళీ, ఎంపిడిఒ రామాం జనేయులు, ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, మహిళా నాయ కులు , మండల అధికారులు, ప్రజ ాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు రమాదేవి

బెల్ట్ షాపులతో కాపురాలు కూలుతున్నాయి

ప్రజాచైతన్య యాత్ర బృందం ఎదుట మహిళల ఆవేదన

ప్రజాశక్తి - పంగులూరు

మద్యం బెల్ట్ షాపుల కారణంగా కాపురాలు కూలి పోతున్నట్లు పంగులూరు మండలం కోటపాడు దళిత వాడల మహిళలు వాపోయారు. మగాళ్ల సంపాదనంతా మద్యానికి ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. మద్యం తాగి వచ్చి తమపై దాడులు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా చైతన్య యాత్ర బృందం కోటపాడులోని రెండు దళిత కాలనీల్లో శనివారం పర్యటించింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యలను సిపిఎం బృందం ఎదుట ఏకరువు పెట్టారు. ఓ వ్యక్తి ప్రతిరోజూ పూటుగా తాగి వచ్చి భార్యను కొట్టడంతో ఆమె అలిగి పుట్టింటికి వెళ్లినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాలు లేక దళిత కాలనీలో ఒక్కొక్క ఇంట్లో రెండు, మూడు కుటుంబాల వారు నివశిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం బాగు లేనపుడు, ప్రమాదాలు జరిగినప్పుడు అప్పులు ఇచ్చే వాళ్ళు లేక ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారుల వద్ద అప్పులు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పులు తిరిగి చెల్లించ లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. వర్షా కాలంలో రోడ్లపై నడవాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. దోమలు విపరీతంగా ఉన్నట్లు తెలిపారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి. రమాదేవి మాట్లాడుతూ బెల్ట్‌షాపుల ▶ 2లో

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి : మద్దిశెట్టి

ప్రజాశక్తి-టంగుటూరు

రాబోవు కాలంలో మరిన్ని ఎ.1 ఆధారిత ఉద్యోగాలు, పరిశ్రమలు వస్తున్నట్లు సిఎస్ఐటీ చదువుతున్న విద్యార్థులకు కళాశాల సెక్రటరీ, కరస్పాండ్ డాక్టర్ ఎం శ్రీధర్ వివరించారు. విద్యార్థులు తగువిదంగా నైపుణ్యాలను నేర్చుకోవాలని కళాశాల సెక్రటరీ, కరస్పాండ్ డాక్టర్ ఎం. శ్రీధర్ సూచించారు. ఒంగోలు లోని స్థానిక ఫేస్ ఇంజరనీరింగ్ కళాశాలలో డి ఎక్స్ సి టెక్నాలజీకి చెందిన ఆటోమేషన్ టెస్ట్ ఇంజనీర్ బట్టు గోపి కృష్ణ కి డాక్టర్ ఎం. శ్రీధర్ మెక్క ని ఇచ్చి స్వాగతం పలికారు. పేస్ కాలేజీలో డి ఎక్స్ సి టెక్నాలజీ కి చెందిన ఆటోమేషన్ టెస్ట్ ఇంజనీర్ చే "రోజువారీ పనులలో వాడుకునే ఎ.1 సాధనాల" పై డి ఎక్స్ సి టెక్నాలజీకి చెందిన ఆటోమేషన్ టెస్ట్ ఇంజనీర్ బట్టు గోపి కృష్ణ విద్యార్థులకు శిక్ష ఇచ్చారు. ఒంగోలులోని స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఐటీ చదువుతున్న విద్యార్థులకు రోజువారీ పనులలో వాడుకునే ఎ.1 సాధనాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆటోమేషన్ టెస్ట్ ఇంజనీర్ బట్టు గోపి కృష్ణ మాట్లాడుతూ మనం రోజువారీ కార్యక్రమాల కోసం ఎలాంటి ఎ.1 సాధనాలు అందుబాటులో ఉన్నాయి, వాటిని ఏ విదంగా వాడి మన పని సామర్థ్యాన్ని పెంచుకుంటూ ఎంత త్వరగా పనులు పూర్తి చేయవచ్చో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కె. మూర్తి , సిఎస్ఐటీ హెచడి ఎస్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ ఎన్. అభిషిక్, అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి- కొమరోలు

కొమరోలు మండలంలో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొమరోలు విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమత్తుల నేపథ్యంలో మండలంలో ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. కావున మండలంలోని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

కుదింపు జాబితాలో 'దిండి'

(మొదటిపేజీ తరువాయి)

విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దిండి సముద్రతీర ప్రాంతాన్ని పర్యాటకంగా కూడా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. ఈ నేపథ్యంలో 50 ఎకరాలు పర్యాటక శాఖకు బదలాయించాలని ఉత్తర్వులు వచ్చాయి. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా ఆక్వా పార్కు కోసం ముందుగా రూ.250 కోట్లను కేటాయించారు. రాష్ట్రప్రభుత్వం తన వాటా ధనం మంజూరు చేయని కారణంగా పార్కు పనులు ముందుకు సాగలేదు. అదేవిధంగా పార్కు కోసం కేటాయించిన భూములు రెవెన్యూ శాఖ నుంచి మత్స్యశాఖకు బదలాయింపులో జాప్యం నెలకొంది. భూ బదిలీల సమస్య ముగిసాక ఆక్వా పార్కు ప్రాజెక్టు వ్యయాన్ని రూ.188 కోట్ల తగ్గించారు. ప్రస్తుతం నిధుల కొరత కారణంగా ఈ మొత్తాన్ని రూ.88 కోట్లకు కుదించారు. ఇందులో కేంద్రం వాటా ధనం రూ.53 కోట్లు, రాష్టం వాటా రూ.35 కోట్లుగా ఉంది. సవరించిన అంచనాలతో ప్రతిపాదనలు సిద్దం చేశారు. దీనికి మళ్లీ అనుమతులు రావాల్సిఉంది. అనుమతులు, నిధులు ఎప్పటికి మంజూరవుతాయో, ఆక్వా పార్కు పనులు ఎప్పటికి నుంచి ప్రారంభిస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉంది.

మామిడికి 'పేను బంక'

(మొదటిపేజీ తరువాయి)

అనుకూలంగా లేదు. ఒకరోజు విపరీతంగా మంచు పడుతోంది. మరో రోజూ ఎండతీవ్రత అధికంగా ఉంటోంది. ఈ పరిస్థితుల కారణంగా కొత్తకొత్త తెగుళ్లు మామిడి చెట్లకు సోకుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది మామిడి కాయల ధరలు ఎక్కువగా ఉంటాయని రైతులు భావిస్తున్నారు. అందులో భాగంగా మామిడి కాయలను కాపాడుకొనేందుకు రైతులు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. ఇప్పటికే ఎకరాకు రూ.30 వేల పైగా ఖర్చుపెట్టి తెగుళ్ల నివారణకు మందులు కొట్టారు. పేక బంక వల్ల మామిడి ఆకులు నల్లగా వస్తున్నట్లు రైతులు తెలిపారు. పూతను తినడం వల్ల అది నల్లగా మారి రాలిపోతున్నట్లు పేర్కొన్నారు. పూత రాలిపోవడం వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. కొత్త,కొత్త తెగుళ్లతో అవస్థలకు గురువుతున్నట్లు తెలిపారు. పూత నిలిచి పిందెలు, కాయలు వస్తే మంచి ధరలు వస్తాయని అనుకుంటే పేను బంక రూపంలో ఇబ్బందులు తప్పడం లేదని రైతులు వాపోతున్నారు.

బెల్ట్ షాపులతో కాపురాలు కూలుతున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

కారణంగా దళిత కుటుంబాలు వీధిన పడుతున్నట్లు తెలిపారు. తక్షణమే బెల్ట్ షాపులను మూసివేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులకు గురవు తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం బాగా లేనప్పుడు, ప్రమాదాలు జరిగినప్పుడు ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారులను దళితులు ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని తిరిగి చెల్లించ లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. డాక్రా మహిళలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. దళిత కాలనీల వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రాయని వినోద్ బాబు, మండల కార్యదర్శి తలపనేని రామారావు, నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, పూసపాటి సుబ్బరాజు, సరికొండ రామచంద్రరాజు, కళాకారుడు నందవరపు జాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి సంతనూతలపాడు

మండలంలోని చంద్రపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ విజయవంతం చేసినందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనికను జిల్లా పరిషత్ సీఈవో బి చిరంజీవి ఎంపీడీఓ ఎంపీడీవో డి సురేష్ బాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ చిరంజీవి గ్రామంలో గ్రామ సర్పంచ్ బొడ్డు రామారావు ఈ ఓ ఆర్ డి. ఎం. రమణమ్మ, వేములపాడు ఆరోగ్యశాఖ శాఖ ప్రతినిధి శేషారావు, గ్రామస్తులు,. వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు

స్పందనలో 30 అర్జీలు

ప్రజాశక్తి సంతనూతలపాడు

ఒంగోలులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ప్రజల నుండి 30 అర్జీలు వచ్చాయి. పెన్సన్లు , భూ సమస్యలు, సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తులు వచ్చాయి. శాసనసభ్యులు విజయ్ కుమార్ అర్జీదారుల సమస్యలను తెలుసుకొని వినతి పత్రాలను స్వీకరించారు. దరఖాస్తుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించనున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

వాటర్ బాటిల్స్ అందజేత

ప్రజాశక్తి -చీమకుర్తి

మండలంలోని పులికొండ యూపీ పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఆర్ ఎన్ శివకుమారి వాటర్ బాటిల్స్ అందజేశారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేసవి దష్ట్యా విద్యార్థులకు మంచినీళ్ల బాటిల్స్ అందజేసినట్లు శివకుమారి తెలిపారు. కార్యక్రమంలో పులికొండ కు చెందిన ట్రైలర్ కందుల శ్రీను విద్యార్థులకు మంచినీటి సప్లై కోసం నాలుగు వాటర్ బబుల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి శ్రీనివాసరావు దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ కే అక్బర్, సరోజినీ దేవి, హెూగ్ల, సుజాత, విజయ్ కుమారి, వెంకటేశ్వర్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు

వివరాలు వెల్లడించిన రైల్వే ఎస్ఐ కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

రైళ్లల్లో ప్రయాణికులకు మాయమాటలు చెప్పి ఆపై మత్తుమందు ఇచ్చి బంగారు ఆభరణాలు దోచుకుంటున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టును చీరాల రైల్వే పోలీసులు రట్టు చేశారు. ఈ విషయంపై శనివారం చీరాల జిఆర్‌పి ఎస్ఐ కొండయ్య వివరాలు వెల్లడించారు. గుంతకల్లు రైల్వే జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా ఆదేశాల మేరకు నెల్లూరు డిప్యూటీ సూపర్డెంట్ మురళీధర్ సూచనల ప్రకారం ఒంగోలు జిఆర్‌పి సిఐ ఎస్‌కె మౌలా షరీఫ్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది కలసి చీరాలలో నమోదైన కేసులో భాగంగా దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఏ1గా ఉన్న చత్తీస్‌గఢ్ రాష్ట్రంకు చెందిన కాజల్ వర్మను గతంలోనే అరెస్టు చేసి నెల్లూరుకు తరలించినట్లు తెలిపారు. ఆ కేసులో ఏ2గా ఉన్న హర్యానా రాష్ట్రం, కైదాలు జిల్లా, దుబ్బాల మండలం, దోల పట్టి గ్రామంకు చెందిన విజయేందర్ కుమార్‌ను శనివారం అరెస్టు చేసి అక్కడ కోర్టులో హాజరు పరిచిన అనంతరం నెల్లూరు రైల్వే కోర్టులో హాజరపరిచి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైళ్లల్లో ప్రయాణించేటప్పుడు అపరిచిత వ్యక్తుల నుండి ప్రయాణికులు ఎవరు తినిబండరాలు తీసుకోకుండా జాగ్రత్తలు తీసుకొని వారి వస్తువులతో సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని కోరారు. అయితే అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన చీరాల జిఆర్‌పి ఎస్ఐ కొండయ్యను మరియు ఆర్పిఎస్ సిబ్బంది ఎస్.కె ఖాదర్బాషా డి.శ్రీను, రాజు, పి.లక్ష్మీనారాయణను నెల్లూరు డిప్యూటీ సూపర్డెంట్ జి.మురళీధర్, జిఆర్పి ఒంగోలు సిఐ ఎస్.కె మౌలా షరీఫ్‌లు అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు


మృతి చెందిన రాములు నాయక్

గొర్రెల మందను ఢీకొన్న లారీ

వ్యక్తి, ఐదు గొర్రెలు మృతి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని మల్లాపాలెం క్రాస్ రోడ్డు వద్ద వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టి ఐదు గొర్రెలు, ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపిన సమాచారం మేరకు.. మండలంలోని నరజాములతండాకు చెందిన పోపావత్ రాములు నాయక్ (48), మరొక వ్యక్తి గొర్రెల మందను తీసుకొని త్రిపురాంతకం వైపు వెళుతుండగా మార్గమధ్యంలో మల్లాపాలెం క్రాస్ రోడ్డు దగ్గర గల ఆవుల వెంకటరెడ్డి కోళ్లఫారం దాటి వెళుతుండగా వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా వస్తూ రాములు నాయక్‌ను, గొర్రెలను ఢీ కొట్టాడు. దీంతో రాములు నాయక్ తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఐదు గొర్రెలు మృతి చెందాయి. మృతుడి భార్య పోపావత్ సరస్వతి బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.


పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

'మొక్కజొన్న' పరిశీలన

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని బైట మంజులూరులో మొక్కజొన్న పైరును శనివారం వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. పరిశీలన కోసం మొక్కజొన్న మొక్కలను వారి వెంట తీసుకువెళ్లారు. కొమ్మినేని వారి పాలెం గ్రామ రైతు కొమ్మాలపాటి ఆదిశేషయ్య పంగులూరు మండలం బయట మంజులూరు గ్రామంలో పొలం కౌలుకు తీసుకుని కర్నూలు విత్తనాల కంపెనీ నుంచి మొక్కజొన్న పైరును సాగు చేశారు. ఈ విత్తనాలను ముప్పవరం గ్రామంలోని బాలాజీ విత్తనాల షాపులో కొనుగోలు చేశారు. అయితే విత్తనాలు నాటిన 76 రోజుల నుంచి 80 రోజులకు కూడా వెన్ను రాలేదు. కొన్ని మొక్కలు బాగా ఎత్తుగా పెరిగి మూడు నాలుగు కాండేలు వచ్చి అవి పెద్దవి కాలేదు. దిగుబడి తగ్గుతుందని భావించిన రైతు ఆదిశేషయ్య అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు శనివారం మొక్కజొన్న పొలాన్ని లాం వ్యవసాయ పరిశోధనా స్థలం శాస్త్రవేత్తలు, ప్రిన్సిపల్ శాస్త్రవేత్త సివి చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ దయానా గ్రేస్‌లు పరిశీలించి మొక్కజొన్న మొక్కలను వారి వెంట తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్టూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కె.వి శ్రీనివాసరావు, పంగులూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి, కర్నూలు విత్తనాలు కంపెనీ ప్రతినిధులు, రైతు కొమ్మలపాటి ఆదిశేషయ్య పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు ప్రత్యేక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-వేటపాలెం

పదో తరగతి పరీక్షలు వ్రాస్తున్న దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక వసతులు కల్పించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా డిమాండ్ చేశారు. శనివారం ఆయన దివ్యాంగుల హక్కుల చట్టం 2016 చట్టం అమలు చేయాలని పత్రిక ప్రకటన విడుదల చేశారు. పరీక్షలు రాస్తున్న కేంద్రంలో వీల్ చైర్లు, ర్యాంపులు, మంచినీటి వసతి వారికి అనుకూలమైన వాతావరణంలో గ్రౌండ్ ఫ్లోర్‌లోనే పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నా చాలాచోట్ల అమలుపరచడం లేదని వాపోయారు. వేటపాలెంలోని బిబిహెచ్ జూనియర్ కాలేజీలో కనీసం వీల్ చైర్లు ఏర్పాటు చేయలేదన్నారు. దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వీడి అనుకూలమైన వాతావరణంలో పరీక్షలు రాసే వెసులు బాటు కల్పించాలన్నారు. వీల్ చైర్‌లు, ర్యాంపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం సంబంధిత అధికారుల మీద శాఖపరమైన చర్యలు తీసుకోవడానికి పోరాటం చేపడతామన్నారు.

ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తానని మోసం

రూ.22.50 లక్షలు వసూలు

ప్రజాశక్తి-మద్దిపాడు

ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తానని, ఫేక్ యూనివర్సిటీ సృష్టించి డబ్బులు వసూలు చేసిన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం కేసు నమోదు అయింది. ఎస్ఐ శివరామయ్య వివరాల ప్రకారం.. మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామానికి చెందిన విద్యార్థులకు ఓం శ్రీ గాయత్రి యూనివర్సిటీలో ఎంబిబిఎస్ సీటులో ప్రవేశం కల్పిస్తామని రూ.22.50 లక్షలు వసూలు చేశారు. ఈ విషయంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పరీక్షలు ప్రశాంతంగా రాయాలి: కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతోనూ కలెక్టర్ ముచ్చటించారు. ప్రత్యక్షంగా విద్యార్థినులను కలిసి కొంత సేపు వారితో గడిపారు. ఒంగోలు పివిఆర్ బాలికోన్నత పాఠశాలకు వెళ్లి పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థునులతో కలెక్టర్ సోమవారం మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను జిల్లా యంత్రాంగం కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి, ఉన్నత విద్యా భ్యాసానికి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పాస్‌పోర్ట్ లాంటివని కలెక్టర్ వ్యాఖ్యానించారు. పరీక్షలు బాగా రాయాలని 'ఆల్ ది బెస్ట్' చెప్పి విద్యార్థినులలో స్ఫూర్తిని నింపారు. ప్రతి ఆడపిల్ల కనీసం డిగ్రీ పూర్తి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా విద్యాధికారి ఎ.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డు కార్యదర్శి శ్రీనివాసరావు, ఎంఇఒ టి.కిషోర్ బాబు, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎ.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.


ఆల్ ది బెస్ట్ చెబుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఇసుక మాఫియాకు అడ్డాగా 'కొండపి'

నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీపతి సతీష్ ఆరోపణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండల పరిధిలోని పాలేరు నదీ పరివాహక ప్రాంతంలో పదుల సంఖ్యలో ప్రొక్లెయినర్లను మోహరించి టిప్పర్లతో యథేచ్ఛగా ఇసుక మాఫియాకు తెర లేపారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీపతి సతీష్ ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశలో సతీష్ మాట్లాడారు. ప్రతి రోజూ వేల టన్నులలో ఇసుకను తవ్వి నదీ గర్భంలో సుమారు 12,13 అడుగుల లోతున గుంతలు చేస్తున్నట్లు తెలిపారు. మైనింగ్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం గురించి మైనింగ్ అధికారుల దష్టికి తీసుకువెళ్లినా చోద్యం చూస్తున్నట్లు తెలిపారు. మొక్కుబడిగా ఓ టిప్పర్‌ను సీజ్ చేసి పత్రికా ప్రకటనలు ఇస్తున్నారన్నారు. మరుసటి రోజు నుంచి యథేచ్ఛగా టిప్పర్లు ద్వారా ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం పెట్టామని చెబుతున్నా అది ఎక్కడ అమలు చేస్తున్నారో తెలపాలన్నారు ప్రజలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలన్నారు.టంగుటూరు, జరుగుమల్లి, పొన్నలూరు మండలాల్లో మైనింగ్ మాఫియా జరుగుతుందన్నారు. ప్రతి రోజూ రూ.30 లక్షల విలువైన ఇసుక, గ్రావెల్ తరలిస్తున్నారన్నారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని,త్వరలో పూర్తి వివరాలు కలెక్టర్‌కు అందజేస్తామని సతీష్ తెలియజేశారు.

చిన్నారులపై లైంగిక దాడులు నివారించాలి

ప్రజాశక్తి-బాపట్ల

మైనర్లపై లైంగిక దాడులను నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ కే.లలిత రాజేశ్వరి అన్నారు. శనివారం పట్టణంలో ఏరియా వైద్యశాలలో జరిగిన 'పిల్లలపై లైంగిక దాడులు నివారణ' అనే అంశంపై శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఎం. మనోజ్ ప్రద్యుత్ కుమార్ మాట్లాడుతూ పిల్లలపై లైంగిక దాడులకు గురైతే సాక్ష్యాలను ఎలా సేకరించాలో వివరిం చారు. చైల్డ్ సైకాలజిస్ట్ ఆర్.సుప్రజ, గుంటూరు చైల్డ్ సైకా లజిస్ట్ జ్యోతిర్మయి, చైల్డ్ సైకాలజిస్ట్ నాగ కోటేశ్వరరావు, జిల్లా లెప్రసీ టీబి అధికారి మహమ్మద్ సాదిక్, జిల్లా ఎఫ్‌డిపి నోడల్ అధికారి బి.వీర బ్రహ్మం, కె.భూషణం, ఏవో పిదాడులనుర్జున రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమాదేవి

శ్యాంబాబు సేవలు మరువలేనివి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు రమాదేవి

ప్రజాశక్తి-కొల్లూరు

తిప్పలకట్ట గ్రామానికి చెందిన మండే శ్యాంబాబు సంస్మరణ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి హాజరయ్యారు. శ్యామ్‌బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో కూలి రేట్లు పెంపు కోసం శ్యాంబాబు చిన్న వయసులోనే పోరాట పటిమ చూపించారని కొనియాడారు. తమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించాలని ఆలోచనతో భగత్ సింగ్ యూత్ అనే పేరుతో యూత్‌ని చైతన్యపరిచి అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, కొల్లూరు, భట్టిప్రోలు మండల కార్యదర్శులు వేములపల్లి వెంకట రామయ్య, జి.సుధాకర్, నాయకులు పి.మనోజ్, బిఎల్‌కే ప్రసాద్, జి.నాగరాజు, బోనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

చీరాల ఏరియా వైద్యశాలలో చోరీకి యత్నం

ప్రజాశక్తి-చీరాల

పట్టపగలే చోరీకి పాల్పడిన వ్యక్తిని వైద్యశాల సిబ్బందిని పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించిన సంఘటన చీరాల ఏరియా వైద్యశాలలో శనివారం జరిగింది. అందిన వివరాలు మేరకు.. పట్టణంలోని పేరాల సెంటర్లో వెల్డింగ్ షాపులో పనిచేసే వ్యక్తి చీరాల ఏరియా వైద్యశాలలోని ఫార్మసీ, సామాన్లు భద్రపరిచే గది తాళం పగలు గొట్టి అందులోనే పలు సామాగ్రిని అపహరించే క్రమంలో హాస్పిటల్ సిబ్బంది పట్టుకున్నారు. అయితే విషయాన్ని హాస్పిటల్ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఒకటో పట్టణ పోలీసులను సంప్రదించి జరిగిన విషయాన్ని పోలీసులకు వెల్లడించింది. అప్పుడు విధులలో ఉన్న సెక్యూరిటీ సూపర్‌వైజర్ సాల్మన్ రాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ మేరకు ఒకటవ పట్టణ సీఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ అవార్డుకు ఎంపిక

ప్రజాశక్తి-వేటపాలెం

అక్కాయపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైనట్లు హెచ్‌ఎం భవనం బద్రిరెడ్డి తెలిపారు. విద్యార్థులు గవిని సుమా మల్లేశ్వరి ప్రాజెక్టు నీటి పంపిణి విధానానికి, బెల్లంకొండ వైష్ణవి తయారుచేసిన ప్రాజెక్టు వైర్‌లెస్ పొల్యూషన్ మానిటరింగ్ సిస్టమ్‌లు 2024-25 విద్యా సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో ఎంపిక అయినట్లు తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అవార్డుకు సెలెక్ట్ అవడంలో వారికి గైడ్ టీచర్స్‌గా వ్యవహరించిన కరోడి శ్రీనివాసరావు, బూదటి అనురాధలను, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.జయరావు, శ్రీనివాసరెడ్డి, అంజమ్మ, బాలసుబ్రమణ్యం, ఖమరున్నిసా బేగం, డేటా ఎంట్రీ ఆపరేటర్ వై వి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

అండర్ పాస్ నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-బాపట్ల



వినతిపత్రం అందజేసిన దృశ్యం

ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జిని త్వరితగతిన నిర్మించాలని పౌర సమాఖ్య సభ్యులు శనివారం విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర పాటిల్‌కు బాపట్ల రైల్వే స్టేషన్ లోవిజ్ఞప్తి చేశారు. రైల్వే స్టేషన్ తనిఖీ నిమిత్తం వచ్చిన రైల్వే అధికారులకు ఈ మేరకు పౌర సమాఖ్య సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షులు విజయ కుమార్ మాట్లాడుతూ ఎక్కువ ఎత్తులో ఆర్‌యుబి నిర్మించక పోయినా, ద్విచక్ర వాహనదారులకు, కార్లు, ఆటోలకు అనువుగా ఉండే విధంగా అండర్ పాస్ నిర్మించాల్సిన అవసరం ఉందని డిఆర్‌ఎంకు అందించిన వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. వందే భారత్, జిటి ఎక్స్‌ప్రెస్ వంటి పలు రైళ్లు బాపట్ల స్టేషన్లో నిలిపే విధంగా విజ్ఞప్తి చేశామన్నారు. వినతిపత్రం అందించిన వారిలో పౌర సమాఖ్య అధ్యక్షులు ఉపాధ్యక్షులు జమ్రుద్ భాషా, ఫోరంపర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు, సమాఖ్య సభ్యులు తోట రామాంజనేయులు, కరణం రవీంద్ర, మానం అప్పారావు పాల్గొన్నారు.

నేడు చెరుకూరి హాస్పిటల్స్ ప్రారంభం

ప్రజాశక్తి-ఇంకొల్లు

ఇంకొల్లు-పర్చూరు రహదారిలో చెరుకూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని నూతనంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు న్యూరాలజిస్ట్ గోల్డ్ మెడల్ మరియు డాక్టర్ రాజ్యలక్ష్మి ఎర్రమోతు చేతులు మీదుగా ప్రారంభించనున్నట్లు హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ చెరుకూరి రామకృష్ణ తెలిపారు. ఆధునిక టెక్నాలజీతో ప్రారంభించనున్న వైద్యశాలను ఇంకొల్లు మరియు పరిసర గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-పర్చూరు

పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఓ-1 సత్యన్నారాయణ శనివారం తెలిపారు. మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్ష కేంద్రాల్లో మొత్తం 672 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు చెప్పారు. వైఆర్ హైస్కూల్‌లో 188 మంది విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్లో 268 మంది, బిఆర్ అండ్ టిపి జూనియర్ కళాశాలలో 163 మంది, జడ్పీ స్కూల్ అన్నం బోట్లవారి పాలెంలో 53 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఎంఈఓ తెలిపారు.

అద్దంకి: అద్దంకి మండలంలో 980 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఈవో బూదాటి సుధాకర్ తెలిపారు. మొత్తం 6 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే హాల్ టికెట్‌లు మంజూరు చేసినట్లు తెలిపారు. పరీక్షకు అరగంట ముందు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు.

ఒత్తిడి విడనాడితే.. ఉత్తమ ఫలితాలు

పదో తరగతి విద్యార్థులకు నిపుణుల సూచన

సబ్జెక్టుల వారీగా వ్యూహం అనుసరించాలి

రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి- చీరాల

మార్చి మాసం రాగానే పది విద్యర్థులలో తెలియని ఆందోళన. ఓ వైపు పాఠశాల దశను వీడి కళాశాల వైపు అడుగులు వేయబోతున్నాం అనే అనందం. మరోవైపు పది పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు తెలియని టెన్షన్. అప్పటి వరకు అన్ని పరీక్షలు తమ పాఠశాలలోనే తెలిసిన ఉపాధ్యాయులు మధ్యలో తోటి స్నేహితులతో కలసి సరదాగా పరీక్షలు రాసిన అలవాటు. అయితే కొత్త వాతావరణంలో ఎగ్జామ్ సెంటర్‌కు వెళ్ళి తెలియని విద్యర్థుల మధ్యలో పరీక్షలు రాయటం వారికీ కొంత ఆందోళనగా ఉన్నప్పటికి వారి ఉన్నత భవిష్యత్‌కు నాందిగా పది పరీక్షలు ఎంతో కీలకం అనటంలో ఎలాంటి సందేహం లేదు. విద్యార్థులు భయభ్రాంతులకు గురి కాకుండా ఎలా రాయాలి అనే అంశాలపై సీనియర్ ఉపాధ్యాయులు సలహాలు ఇస్తున్నారు.

పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి..

ప్రతి సబ్జెక్టుకు తగిన సమయం కేటాయించేలా టైమ్ టేబుల్ తయారు చేసుకోవాలి. చదవి సిలబస్‌ను పూర్తిగా అర్థం చేసుకోవాలి. కొత్త విషయాలు సిలబస్‌లను చదవడానికి ప్రయత్నించకుండా రివిజన్‌పైనే దృష్టి పెట్టి పాజిటివ్‌గా ఆలోచిస్తూ తమ సామర్థ్యం పైనే విద్యార్థులు నమ్మకం ఉంచాలని అధ్యాపకులు అంటున్నారు. మాక్ టెస్టులు రాయడం వల్ల మీ సామర్థ్యాన్ని అంచనా వేసుకోని తప్పులను గుర్తించి, వాటిని సరిచేసుకోవచ్చు. సమయాన్ని సద్వినియోగం చేసుకోని పాజిటివ్ గా ఆలోచించాలి. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు.



పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

బాపట్ల జిల్లాలో మొత్తం 16,799 మంది 103 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కావలసిన త్రాగు నీరు, విద్యుత్, టాయిలెట్స్, మెడికల్ సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి విద్యార్థికి వారి హాల్ టికెట్‌పై ఆర్‌టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. సకాలంలో బస్సులు తిప్పే విధంగా చర్యలు చేపట్టారు. కలెక్టర్ అదేశానుసారం సమస్యాత్మక కేంద్రల వద్ద 144 సెక్షన్ విధించి సి సి కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు.

ధైర్యంగా పరీక్షలు రాయాలి: కెఎస్ కుమార్, హెచ్‌ఎం

విద్యార్థులు ధైర్యంతో పరీక్షలు రాస్తే మంచి ఉత్తీర్ణత సాధిస్తారు. యుటిఎఫ్, ఎస్‌సిఈఆర్‌టి రెండు పుస్తకాలు విద్యార్థుల ఉత్తీర్ణతకు ఎంతగానో దోహదపడతాయి. ఈ ఏడాది సిబిఎస్‌సి సిలబస్ రావడంతో మొదటి నుంచే జాగ్రత్త వహిస్తూ శ్రద్ధగా చదివించాం. సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

ఒత్తిడిని జయించి విజయం సాధించాలి: సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంఈవో

10వ తరగతి పరీక్షలకు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ధైర్యంతో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఈ పరీక్షలు జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు. వీటి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. విద్యార్థులు సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో చదివితే ఒత్తిడిని జయించి మంచి ఫలితాలు సాధించవచ్చు.

పగలు కుక్కల బెడద.. రాత్రిళ్లు దోమల దాడి

కంటిమీద కునుకు పట్టని పట్టణవాసులు

ప్రజాచైతన్య యాత్రలో వెలుగుచూస్తున్న సమస్యలు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణంలో పగలు కుక్కలు బెడద.. రాత్రిళ్లు దోమల దాడితో ప్రజలకు కంటిమీద కునుకు పట్టడం లేదని స్థానికులు సీపీఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. శనివారం సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో అనేక సమస్యలు వెలుగు చూశాయి. పట్టణంలోని ప్యాడిసన్ పేటలో మూసేసిన రీచ్ హాస్టల్లో విషపురుగులు చేరి పేట వాసులను భయాందోళన గురి చేస్తున్నాయని ప్యాడిసన్ పేట వాసులు వాపోయారు. మురుగు కాలువల్లో నీరు నిలిచి దోమలకు ఆవాసంగా మారిందన్నారు. కాలువల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయడం లేదన్నారు. కార్మికులు లేకపోవడంతో పారిశుధ్య నిర్వహణ ఆటంకంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు ఎం కొండయ్య మాట్లాడుతూ పట్టణంలో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి జరగడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారన్నారు. దీని పరిష్కారానికి సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పోరు, దోమలపై దండయాత్ర అనే అంశాలపై పట్టణంలో ఉద్యమం చేపడుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శరత్ సుభాషిననణి స్పందన, కె.నాగేశ్వరరావు, భోగిరెడ్డి దినేష్ పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.



బాపట్లలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



జువ్వలపాలెంలో మహిళలతో మాట్లాడుతున్న సీపీఎం నేతలు

కొల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార కోసం సిపిఎం ఆధ్వర్యంలో శనివారం జువ్వలపాలెం పంచాయతీ పరిధిలో నాయకులు పర్యటించారు. జువ్వలపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న ఇసుక క్వారీని వెంటనే తెరిపించాలని అలాగే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, కొల్లూరు మండల కార్యదర్శి వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ గత 25 రోజులుగా జువ్వలపాలెం ఇసుక క్వారీ ఆపివేయడం వల్ల పనులు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. కొత్తగూడెంలో దళితులకు స్మశాన స్థలమును లేదని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏర్పాటు చేయడం లేదని స్థానికులు తెలిపారు. వెంటనే దళిత వాడకు స్మశాన స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని మరి ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన వాగ్దానాల్ని అమలు పరచాలని కోరారు.

మార్టూరు: మార్టూరులోని రామ్ జనార్ధన కాలనీవాసులు శనివారం నాడు అనేక సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం 200 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినా కొన్ని కుటుంబాలకు ఎలాంటి పట్టాలు ఇవ్వలేదన్నారు. ఇంటికి కరెంటు మీటర్ ఉన్నా, ఇంటి పన్ను కట్టించుకుంటున్నారు కానీ ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయలేదని చెప్పారు. కాలనీలో డ్రైనేజీలు పూర్తిగా పూడిపోయాయని, దోమలు కుట్టి రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మజుందర్, బి.హనుమంతరావు, వైరాంబాబు, సూరిబాబు, గఫూర్ పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి

ప్రఖ్యాత పద్యకవి, సాహితీవేత్త చదలవాడ లక్ష్మీనరసింహారావుకు పుట్టంరాజు బుల్లెయ్య - రామలక్ష్మమ్మల విశిష్ట సాహితీ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు ట్రస్టు అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు. పుట్టంరాజు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదలవాడ పద్య రచనలో అపారమైన ప్రతిభను కనబరిచారని తెలిపారు. శ్రీగిరి వెంకటేశ్వర శతకం, పద్యభారతి (ఖండకావ్యం), రోజుకో సూక్తి, ప్రబంధయుగకర్త ఎఱ్ఱాప్రెగడ వంటి విశిష్ట రచనలతో తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఈ పురస్కారాన్ని పుట్టంరాజు కళాక్షేత్రంలో ఈ నెల 23న అందజేయనున్నట్లు తెలిపారు. ప్రముఖ సాహితీవేత్తలు, కవులు, గౌరవ అతిథులు హాజరయ్యే ఈ వేడుకలో, చదలవాడ లక్ష్మీనరసింహారావు సాహిత్య సేవలను ఘనంగా సన్మానించనున్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ కౌముది గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కార్యదర్శి కె.వి.పోలిరెడ్డి, కోశాధికారి చుండూరి మురళీ సుధాకర రావు, కుందా సుబ్బారావు, నిమ్మరాజు నాగేశ్వర రావు, కె.పాపారావు, ఆర్.రాజశేఖర్, కె.కుమార్ పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండల పరిధిలోని గుంటూరు గూడెం చర్చి వద్ద ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దళిత బహుజన రిసోర్స్ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు స్వయంకృషితో ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఏపీఎం జి.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్ సి ఏరియా కోఆర్డినేటర్ బి.భగవాన్ దాస్, పి.మనోజ్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకులను శనివారం లెక్కించారు. ప్రత్యేక అధికారిణి రామయ్య గారి రమణమ్మ, దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి మదమంచి తిమ్మానాయుడు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. స్వామివారికి కానుకల రూపంలో రూ.14,25,272, అన్నదానానికి రూ.12,939 ఆదాయం సమకూరింది. గత వార్షికోత్సవ తిరునాళ్లలో రూ.8,26,081 ఆదాయం కాగా ఈ ఏడాది అదనంగా రూ.5,99,191 ఆదాయం సమకూరిందని ప్రత్యేక అధికారిని రమణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గుంటుపల్లి వాసు బాబు, మదనమోహన్, పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానములో తిరునాళ్ల సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 15 రోజుల నుంచి రూ.1,38,334 ఆదాయం సమకూరగా, పూజా టిక్కెట్లు ద్వారా మరో రూ.1,28,270 ఆదాయం వచ్చింది.


ప్రజాశక్తి 5
ఆదివారం 16 మార్చి 2025

'వెలిగొండ' నీటిపై నమ్మకం లేదు

ప్రజా చైతన్య యాత్ర బృందం ఎదుట ప్రజల ఆవేదన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వెలిగొండ ప్రాజెక్టు పూర్తై తమ పొలాలకు నీళ్లు వస్తాయన్న నమ్మకం లేదని వీరాయిపాలెం, అయ్యంబొట్లపల్లి, గోళ్లవిడిపి, యర్రగొండపాలెం, కొలుకుల, వాదంపల్లి, గుర్రపు శాల, గంగుపల్లి, అమానిగుడిపాడు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా చైతన్య యాత్ర బృందం ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలపై ప్రజాచైతన్య యాత్ర బృందం వద్ద ఏకరువు పెట్టారు. మిరప, బత్తాయి, నిమ్మ తోటలను రక్షించు కునేందుకు బోర్లలో భూగర్భజలం అడుగంటడంతో భార్యల పుస్తెలు తాకట్టు పెట్టి ఆ బోర్లలో డ్రిల్లింగ్ చేయించుకున్నట్లు తెలిపారు. అయినప్పటికీ నీరు పడలేదని వాపోయారు. ప్రేస్తుతం ఉపాధి పనులు కూడా కల్పించలేదని వాపోయారు. వ్యవసాయ పనులు కూడా అంతం మాత్రంగానే ఉండటంతో గత్యంతరం లేక తెలంగాణాకు వలసలు పోవాల్సి వస్తుందని తెలిపారు. తీగలేరు కాలువ పూడిపోయినట్లు తెలిపారు. మిర్చికి గిట్టుబాటు ధరలు లేవని వాపోయారు. నీటి సమస్య



ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

తీవ్రంగా ఉందన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయక పోతే ఇతర ప్రాంతాలకు వలసపోవాల్సి వస్తుందని వాపోయారు. ప్రజా చైతన్య యాత్ర బృందం తొలుత యర్రగొండపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి సోమయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డికెఎం రఫీ, సిపిఎం నాయకులు దుగ్గెం పూడి తిరుపతిరెడ్డి, టి.రూబేను, టంగుటూరి సత్యనారాయణ, భూమని వెంకటేశం, షేక్ చిన్నవలి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : ఇళ్ల స్థలాలు లేక అవస్థలు పడుతున్నట్లు మండల పరిధిలోని చిన్న గుడిపాడు, దోర్నాల గ్రామాల ప్రజలు వాపోయారు. ప్రజా చైతన్య యాత్ర బృందం ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ప్రజా చైతన్య యాత్ర బృందం ఎదుట ఏకరువు పెట్టారు. ఇళ్ల స్థలాల కోసం అనేకసార్లు దరఖాస్తు చేసుకున్న ఫలితం లేదని తెలిపారు. గ్రామాల్లో వేసవికి ముందే నీటి ఎద్దడి తలెత్తినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డికెఎం.రఫీ, నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, టి. రూబేను, ఏసోబు, దావీదు, గోపిదేశి మల్లయ్య, దొడ్డా సుబ్బారెడ్డి, పిచ్చయ్య పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

జిల్లా ప్రత్యేక అధికారి కతికా శుక్లా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఏపి ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కతికా శుక్లా తెలిపారు. బాపట్ల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రంలో వసతులను ఆమె పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. బాపట్లలోని అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రత్యేక



పరీక్షా కేంద్రంలో పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్

అధికారికి వివరించారు. 7,979 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 7,710 మంది హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, కళాశాల ప్రధానాచార్యులు జి. కోటేశ్వరరావు, పరీక్షా కేంద్రం సిఎస్ టి.భవాని పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కతికా శుక్లా, కలెక్టర్

శంకరన్‌కు నివాళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పేదల సంక్షేమానికి ఎస్ఆర్. శంకరన్ చేసిన సేవలు మరువలేనివని ఏపి ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కతికా శుక్లా తెలిపారు. బాపట్ల కలెక్టరేట్‌కు మొదటిసారిగా వచ్చిన శుక్లా కలెక్టరేట్‌లోని ఎస్ఆర్.శంకరన్ విగ్రహానికి పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను విమర్శిస్తే సహించం

- ఏ వ్యాపారం చేయకుండా బాలినేనికి కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి
- ఆయన చెప్పే అబద్దాలు ప్రజలు నమ్మరు
- వైసిపి ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరు రవిబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి బాలినేని శ్రీనివాస రెడ్డికి లేదని, మరోసారి విమర్శిస్తే సహించబోమని వైసిపి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు మండిపడ్డారు. పిఠాపురంలో నిర్వహించిన జనసేన జయకేతనం కార్యక్ర మంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి వైఎస్.జగన్‌పై చేసిన వ్యాఖ్యలను వైసిపి నాయకులు ఖండించారు. వైసిపి జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రవిబాబు మాట్లాడారు. తిరుమల వెంకటేశ్వర స్వామి సాక్షిగా బాలినేని శ్రీనివాసరెడ్డి అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. కొడుకు, మనుమడిపై ఒట్టు వేసి అబద్దాలు చెప్పటాన్ని ప్రజలు నమ్మరన్నారు. వైవిసుబ్బారెడ్డి లేకుండా వైఎస్ఆర్ ఆయనకు ఎలా బంధువయ్యారో బాలినేని చెప్పాలని ఆయన ప్రశ్నించారు. తన చెల్లిని ఇచ్చిన పాపానికి వైవి. సుబ్బారెడ్డి తమ కుటుంబానికి వచ్చిన అవకాశాలను వదులుకుని బాలినేనికి ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంతగా



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చుండూరి రవిబాబు

ప్రయత్నించారో మర్చిపోతే ఎలా ఆయన ప్రశ్నించారు. ఆనాడు మాగుంట కుటుంబాన్ని, జిల్లా నాయకులను ఒప్పించి బాలినేనికి టికెట్ ఇప్పిస్తే ఆయన త్యాగాలు చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రి పదవిని త్యాగం చేశానని బాలినేని అమాయక జనాలకు ఎన్నాళ్ళు చెప్పుకుంటారన్నారు. కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రిగా కొనసాగినంత కాలం బాలినేని మంత్రివర్గంలోనే ఉన్నారని, తర్వాత కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కొత్త కేబినెట్‌లో బాలినేనికి స్థానం దక్కక రెండు నెలలు ఎదురు చూశారన్నారు. ఆఖరికి ఓదార్పు యాత్రకి బాలినేని మొహం చాటేశాడని విమర్శించారు. ఆస్తులు అమ్ముకున్నానని, జగన్ దోచుకున్నాడని చెప్పటం కూడా పచ్చి అబద్ధమన్నారు. బాలినేని సొంతూరు కొణిజేడులో ఆయన తండ్రి సంపాదించిన ఆస్తులు ఒక ఎకరా కూడా అమ్ము కోలేదని గ్రామస్తులు చెబుతున్నారన్నారు. తండ్రి ఆస్తులు అమ్మడమే నిజమైతే ఆయన చేసిన రాజకీయాలకు ఎన్నిసార్లు తండ్రి ఆస్తులు అమ్ముకోవాలో చెప్పాలన్నారు. గతంలో జిల్లాలో 12 సీట్లు ఉంటే ఒక్కో నియోజకవర్గంలో ఐదారు మంది అభ్యర్థులను ప్రోత్సహించి వారిని ఏ విధంగా దోచుకున్నది జిల్లా ప్రజలకు, ఇబ్బందులు పడిన నాయకులకు తెలుసు అని తెలిపారు. తమ అధినాయకుడిపై మాట్లాడిన తర్వాత నిన్ను ఉపేక్షించేది లేదని, నీ గురించి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వందల ఎకరాలు క్వార్ట్జ్, గ్రానైట్ లీజులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ విచారణ చేయిస్తారనే భయంతోనే జనసేనలో బాలినేని చేరారని విమర్శించారు. ఇకనైనా వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అబద్దాలు చెప్పటం మానుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకర్, నాయకులు లంకపోతు అంజిరెడ్డి, నగరికంటి శ్రీనివాసరావు, బొట్ల సుబ్బారావు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

ఎజిపిగా శివ రామకృష్ణ

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్



శివరామకృష్ణ

జిల్లా కోర్టు పరిధిలోని 2 సీనియర్, 3 జూనియర్ సివిల్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఒంగోలు బార్ అసోసియేషన్ న్యాయవాది బోడపాటి వెంకట శివ రామకృష్ణ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఒంగోలు నగరం ముక్తినూతలపాడుకు చెందిన శివ రామకృష్ణ ప్రాథమిక విద్య ముక్తినూతలపాడులో, హైస్కూల్ విద్య త్రోవగుంటలో , ఇంటర్, డిగ్రీ మంగమ్మ కళాశాలలో, న్యాయవిద్య ను వైజాగ్ ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్‌లో పూర్తి చేశారు. 2002 మార్చి నుంచి సీనియర్ న్యాయవాదులు యడవల్లి వెంకటశేషయ్య, రామకృష్ణ కార్యాలయంలో జూనియర్‌గా చేరి 7 ఏళ్ల పాటు పని చేశారు. అనంతరం సొంత కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎజిపి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి శివరామకృష్ణ మూడేళ్లపాటు విధులు నిర్వహిం చనున్నారు. ఎపిజిగా నియమితులైన శివ రామకృష్ణను పలువురు న్యాయవాదులు అభినందించారు.



శ్రీనివాసులును పరామర్శిస్తున్న సురేష్ రెడ్డి, రవీంద్ర రెడ్డి

కండే శ్రీనివాసులుకు పరామర్శ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసులును ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రతినిధులు బెజవాడ సురేష్ రెడ్డి, రవీంద్రర్ రెడ్డి శనివారం పరామర్శించారు. పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ శ్రీనివాసులు సతీమణి కండే ఝాన్సీరాణి మృతిచెందారు. అందులో భాగంగా బెజవాడ సురేష్ రెడ్డి, రవీంద్రర్ రెడ్డి కండే శ్రీనివాసులు, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఝాన్సీరాణి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



నిత్యావసరాలు అందజేస్తున్న దాతలు

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మానవతా సేవా సంస్థ ఒంగోలు శాఖ కన్వీనర్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో చక్కా వెంకట సుబ్బారావు, శ్రీలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో రావి ఆంజనేయులు రోడ్డులోని గుడ్‌న్యూస్ మినిస్ట్రీ అంధుల పాఠశాల విద్యార్థులకు బియ్యం, నిత్యావసర వస్తువులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు, సినీ నటులు దన్నారపు మస్తాన్‌రావు మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ వికలాంగులకు కాస్మోటిక్స్, నిత్యావసర వస్తువులు అందించడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమమన్నారు. మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్ మాట్లాడుతూ అంధులైన విద్యార్థులకు లిపి పుస్తకాలతో పాటు నిత్యావసరాలు అందించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ మోహన్ రావు ట్రస్ట్‌లోని వికలాంగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి జాన్సన్

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

ప్రజాశక్తి-దర్శి

ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులకు రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి ఎస్ జాన్సన్ అన్నారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 226231 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 114086, స్త్రీలు 112137 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 282 బూతులు ఉన్నట్లు తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు ఉంటారని, అందులో ఓటర్ల పూర్తి వివరాలు ఉంటాయని, చేర్పులు, మార్పులు, తొలగింపులకు 6, 7, 8సి పారాలతో సవరణలు చేసుకోవచ్చన్నారు. కావున రాజకీయ పార్టీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. బూత్ లెవల్ అధికారులతో కూడా సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పుల్లలచెరువు చిన్న, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, బిజెపి నాయకులు మాడపాకుల శ్రీను హాజరయ్యారు. కార్యక్రమంలో ఎన్నికలు డిటి దేవప్రసాద్, ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

550పైగా మార్కులు సాధిస్తే బహుమతులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల



కాసు వెంకటేశ్వర్‌రెడ్డి

2025-26 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 550పైగా మార్కులు సాధిస్తే నగదు బహుమతులు అందజేయనున్నట్లు కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ఆర్ఐ కాసు వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం తెలిపారు. మండ లంలోని మరిపాలెం, కొనకనమెట్ల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ప్రదమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.10,116, రూ.7116, రూ.5116 ఇవ్వనున్నట్లు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సానికొమ్ము వెంకటే శ్వర్‌రెడ్డి ద్వారా హెచ్ఎంలకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు తనవంతుగా నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి బాగా చదివి మార్కులు సంపాదించి పాఠశాలకు, ఉపాధ్యాయులు, తల్లి, దండ్రులకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వైభవంగా వెలుగొండస్వామి కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గార్లదిన్నె పంచాయతీ వెలుగొండ క్షేత్రంలోని అలివేలు మంగ సమేత లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. తాడివారిపల్లె వారు లక్ష్మీదేవికి, వాగిచర్లవారు శ్రీవెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉత్సవమూర్తులైన అలివేలు మంగ లక్ష్మీదేవి, శ్రీవెంకటేశ్వరస్వాములను అర్చకులు కూనపులి రమణయ్య శర్మ ప్రత్యేకంగా అలంకరించారు. తర్లుపాడుకు చెందిన దుర్గారావు కళ్యాణ ఘట్టం సంబంధించిన ఉపన్యాసం ఎంతో ఆకట్టుకుంది. అర్చకులు నంద్యాల ప్రసాదాచార్యులు, కొడవటిగంటి వెంకటరమణాచార్యులు, కందాల భార్గవ రామాచార్యుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణల నడుమ కళ్యాణోత్సవం నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలను పారిశ్రామికవేత్త నాదెల సుబ్రహ్మణ్యం దంపతులు, వాగిచర్ల చెంచయ్య, ఉపాధ్యాయులు కశ్శెట్టి జగన్‌బాబు దంపతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, సేవా ఉత్సవ కమిటీ అధ్యక్షులు కుందూరు కాశిరెడ్డి పర్యవేక్షణలో జరిగింది.

జాతీయ డ్రైవింగ్ స్కూల్‌ను పూర్తి చేయాలి

సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బృందం డిమాండ్

ప్రజాశక్తి-దర్శి



డ్రైవింగ్ స్కూలు నిర్మాణాలు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

సంవత్సరానికి రూ.20 వేల మందికి డ్రైవింగ్ శిక్షణ ఇచ్చే లక్ష్యంగా 20ఎకరాల స్థలంలో రూ.18.50 కోట్ల అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం, మారుతి సుజికీ కంపెని కలసి కేంద్ర ప్రభుత్వం ఐడిటిఆర్ పథకంలో భాగంగా 2016లో నిర్మాణాన్ని ప్రారంభించిన జాతీయ డ్రైవింగ్‌స్కూల్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం పాలకుల నిర్లక్షానికి అద్దం పడుతుందని సిపిఎం జిల్లా నాయకులు తాండవ రంగారావు అన్నారు. మండలంలో 4వ రోజు ప్రజా చైతన్య యాత్ర బృందం శనివారం పట్టణంలోని సాయినగర్ వద్దగల డ్రైవింగ్ స్కూల్ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015లో దర్శి ప్రాంతానికి డ్రైవింగ్ స్కూల్ మంజూరు కాగా 2016లో అప్పటి రవాణా శాఖ మంత్రి శిద్దా రాఘవరావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలంతా హర్షం వెల్లుబుచ్చారని అన్నారు. దర్శి పారిశ్రామికంగా అభివృద్ధి ఆవుతుందని, చదువుకున్న యువతీ, యువకులకు ఉద్యోగాలు వస్తాయని, కార్మికులకు ఉపాది అవకాశాలు మెరుగు పడతాయని, నిరుద్యోగ సమస్య పరిష్కరం ఆవుతుందని ఆనందపడ్డారని తెలిపారు. ఆ ఆశలు ఆడియాశలు చేస్తూ 9ఏళ్లయినా పునాదులు, ఫిల్లర్స్‌లతోనే డ్రైవింగ్‌స్కూల్ ఆగిపోయిందని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా నిర్మాణ పనులు అడుగు ముందుకు కదలలేదని విమర్శించారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజల్లో తిరిగి ఆశలు చిగురించాయని అన్నారు. తెలుగుదేశం ఇంచార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్ ఇప్పటి రవాణాశాఖ మంత్రిని కలసి రూ.19కోట్లు మంజూరు చేస్తున్నామని, వెంటనే డ్రైవింగ్‌స్కూల్ పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించి ఇప్పటికి 8 నెలలైనా అతీ, గతీ లేదన్నారు. సిపిఎం మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డ్రైవింగ్‌స్కూల్ పూర్తి అయితే ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, గుంటూరు ప్రజలకు పత్యక్షంగా, పరోక్షంగా 50వేల మందికి ఉపాధి వస్తుందని ప్రభుత్వాలు అంచనా వేశాయని అన్నారు. ఇంత పెద్దసంఖ్యలో ఉపాధి కల్పించే ప్రాజెక్టుకి నిధులు తక్షణమే కేటాయించి పనులు పూర్తి చేసే వరకు సిపిఎం పోరాడుతుందని, ప్రజలంతా తమ మద్దత్తు తెలపాలన్నారు. శివరాజనగర్, సాయినగర్ ప్రాంతాల ప్రజల సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. సాయినగర్ సిపిఎం కార్యదర్శి పోట్లూరి పుల్లయ్య, నారాయణమ్మ, కెవి పిచ్చయ్య, ఈమని నాగేశ్వరావు, మెలికా ఏసుబాబు, కొమరగిరి కోటేశ్వరరావు, సుబ్బరత్నమ్మ, బుల్లి అబ్బాయి, రమేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రజల చైతన్యంతోనే పరిశుభ్రత



స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి, డాక్టర్ లలితసాగర్

ప్రజాశక్తి-దర్శి

స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో తెలుగుదేశం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజా భాగస్వామ్యంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దు, గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగ్‌లు వాడాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. దుకాణాలకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు వాడవద్దంటూ అవగాహన కల్పించారు. నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, మునిసిపల్ కమిషన్ మహేష్ పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా సింగిల్ యుస్ ప్లాస్టిక్‌పై మండలం లోని తుమ్మెదల పాడు పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడవద్దని తెలిపారు. ఎంపిడిఓ ఎల్ కృష్ణమూర్తి, ఇఒఆర్‌డి ఎ సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చైతన్య, సర్పంచ్ నల్లదిమ్ము శేసిరెడ్డి, కార్యదర్శి పాల్గొన్నారు.

సిఎస్.పురం : తాము ఉండే పరిసరాలు ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగ ఉంచుకోవాలని డిజిపేట మాజీఎంపీటీసీ గోదాసు జయరాములు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డిజీపేట చెక్‌పోస్టు వద్ద అటవీశాఖ అధికారులు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ పరిసర ప్రాంతాలన్నిటినీ పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కృపారావు, వై బాలచెన్నయ్య, మహాలక్ష్మయ్య పాల్గొన్నారు.



డిజిపేటలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

వివాహ వేడుకల్లో వైసిపి నాయకులు

ప్రజాశక్తి - వెలిగండ్ల



నూతన వధువును ఆశీర్వదిస్తున్న దద్దాల, గుంటక

మండలంలోని చోడవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు యెలికా నారాయణ కుమార్తె జ్యోతి వివాహం శనివారం మధ్యాహ్నం జరిగింది. వేడుకలకు వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి మాజీ శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి హాజరై పెళ్లి కుమార్తె జ్యోతిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలకు మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొల్లా సుబ్రహ్మణ్యం, కాకర్ల వెంకటేశ్వర్లు, వైసీపీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, నాగూర్ యాదవ్, కేలం అంకిరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, కుప్పనబోయిన వెంకటరామయ్య, కొటాలపల్లి సర్పంచ్ రామన భాస్కరరెడ్డి, మాజీ ఎంపిటిసి మారం వెంకటేశ్వరరెడ్డి, గంజి రవీంద్రారెడ్డి, తాతపూడి నాని, దమ్ము కేశవ హాజరయ్యారు.



ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-సిఎస్.పురం

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సిఎస్.పురంలోని రెండు మసీదుల పరిధిలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు, ఇంటి వద్దనే ఉపవాసాలు పాటిస్తున్న మహిళలకు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి నాయుడు శుక్రవారం సాయం కాలం ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో 300మందికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆయనను మసీదు ఇమాములు, మౌజాన్లు, ముస్లిం సోదరులు, సహచర మిత్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు హఠాన్‌ఖాజా, షమీ, షబానా మొహమ్మద్, జానీ, ఖాజా రహమతుల్లా, మహబూబ్, మహేంద్ర పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తన నివాసం వద్ద 19మంది అర్హులకు రూ.21,55,937 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షులు నాగులాపాటి శివకోటేశ్వరరావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను పాల్గొన్నారు.



నూతన గృహప్రవేశంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

గృహప్రవేశ వేడుకల్లో డాక్టర్ లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని దేవతి మహానంద సోదరులు దేవతి వరప్రసాదరావు, వసుంధర నూతన గృహప్రవేశ వేడుకకు తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. టిడిపి నాయకులు కర్నా శ్రీను ఓణీల ఫంక్షన్‌లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన వెంకట విజయ్‌కుమార్, లక్ష్మీ సౌమ్య వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమాలలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

తాళ్ళూరు : మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తూము వెంకటేశ్వరరెడ్డి, వీరకుమారి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వధూ, వరులు శివకృష్టారెడ్డి, లక్ష్మీభవానిలను తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, బొడ్డు హనుమారెడ్డి, పెరిరెడ్డి పాల్గొన్నారు.

నిదానమ్మ నగరోత్సవం

ప్రజాశక్తి-దర్శి

నగర పంచాయతీలోని బంగారమ్మ బావి వద్ద వెలసిన శ్రీ నిదానమ్మ అమ్మవారి నగర ఉత్సవం కట్టెకోట హరీష్ ఆధ్వర్యంలో కనుల విందుగా జరిగింది. అమ్మవారి దేవస్థానంలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించారు. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు టెంకాయ కొట్టి అమ్మవారి నగరోత్సవం ప్రారంభించారు. ముత్తినీడి శిరీష మహిళల కోలాటం ప్రజలను ఆకట్టుకుంది.

ప్రజాశక్తి
ఆదివారం 16 మార్చి 2025

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

అవగాహన ర్యాలీలు, మానవహారాలు

ప్రజాశక్తి-యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడిలో 'స్వచ్ఛాంధ్ర'పై శనివారం ర్యాలీ నిర్వహించారు. యస్.ఎ.యస్.ఎ కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, తీమ్, ప్లాస్టిక్ కవర్లు వ్యర్థాలను రిజెక్ట్, రెడ్యూస్, రీసైక్లింగ్, ప్రాసెస్ చేయటం వంటి కార్యక్రమాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే జరిమానాలు విధిస్తామన్నారు. సింగిల్ యూజ్ కవర్లు, బాటిళ్ళు నిషేధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ మస్తాన్ రావు, సర్పంచ్ రేణుకా బాలకోటేశ్వరరావు, చంద్రహాస్, సెక్రటరీ శ్రీను పాల్గొన్నారు.

పర్చూరు: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను వాడొద్దని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది అధికారులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ఇంకొల్లు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి కె.సత్యనారాయణ హౌసింగ్ ఏఇ రమేష్, పంచాయతీ రాజ్ ఏఇ శ్రీనివాసరావు, కార్యదర్శి మస్తాన్‌రావు, షేక్ గౌస్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

భటప్రోలు: పర్యావరణ పరిరక్షణకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని ఎంపీపీ డి.వి.లలిత కుమారి కోరారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమంలో ఈనెల ముఖ్యాంశముగా ప్లాస్టిక్ నిషేధాన్ని చేర్చడం జరిగింది. భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జడ్పీటీసీ టి.ఉదయ భాస్కరి, ఏపీఎం జి.శ్రీమన్నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకృష్ణ, హౌసింగ్ ఏఈ సౌమ్య, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఇంకొల్లు: ఇంకొల్లులో ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛందర స్వర్ణాంధ్ర దివాస్ సందర్భంగా ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో వివిధ శా ఖల అధికారులు, సిబ్బంది ఇన్చార్జి పంచాయతీ సెక్రెటరీ అడగడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఇడుపులపాడు యూపీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. హెచ్ ఎం పీ పేర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.



ఇంకొల్లులో విద్యార్థుల మానవహారం



విద్యార్థులు, సిబ్బందితో ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు: పారిశుద్ధ్య నిర్మూలన చేపట్టి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు. దుండిపాలెంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడుక వలన పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో చుండూరు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వేమూరు మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహశీల్దార్ సుశీల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి చొప్పర శేఖర్ బాబు ఉన్నారు.

అమృతలూరు: ఇంటూరులో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో ఎంపీడీవో శేషమాంబ, తహశీల్దార్ నెహ్రూ బాబు, పిఓపి ఆర్డి రవిశంకర్, కార్యదర్శి, సర్పంచ్ ప్రజా శాఖల అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

కారంచేడు: స్వర్ణ పంచాయతీలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో నిషేధం గురించి అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే నేతాజి, తహశీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.

రేపల్లె: స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో టిడిపి నాయకుడు అనగాని శివ ప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ, వైస్‌చైర్ పర్సన్ కాశీ విశ్వనాథ గుప్తా, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తహశీల్దార్ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ వై.కిషోర్ బాబు పాల్గొన్నారు.

చీరాల: స్వచ్ఛ ఆంధ్ర కోసం అందరు కృషి చేయాలని చీరాల డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి డి.గంగాధరరావు అన్నారు. శనివారం చీరాలలోని కస్తూరిబా గాంధీ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్‌ను సందర్శించి రివ్యూ రిజిస్టర్ మరియు ఎస్ఎంసి రిజిస్టర్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటారు. చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి సుధావాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, పివి బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

వేమూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను నిషేధించాలని వేమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జరీనా ఫర్విన్ సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా శనివారం వైద్యశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇందిరా ప్రియదర్శిని, ఫాతిమా, రవళి వైద్యశాల సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

కర్లపాలెం: ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రమంగా ఉంచాలని, పర్యావరణం కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాస రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సందర్భంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, సెక్రటరీ సునీత, ఎంఈఓ మనోరంజని, హెచ్ఎం వేణు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-పర్చూరు

పదో తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు రోటరీ క్లబ్ పర్చూరు సభ్యులు శనివారం పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. యద్దనపూడి మండలంలోని జాగర్లమూడి ఏ.ఎస్. ఉన్నత పాఠశాల, పోలూరు పి.ఎస్.గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు 35 మందికి అట్టలు, పెన్నులు, పెన్సిల్, ఎరాజర్ సామగ్రిని క్లబ్ సభ్యులైన కొల్లా సుబ్బారావు, ఆయన సతీమణి సామ్రాజ్యం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాస రావు, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు కేఎస్ఆరకె ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంకొల్లు: మండలంలోని గంగవరంలో వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని రిటైర్డ్ హెచ్ఎం కరి కమలేశ్వరరావు శనివారం అందించారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి స్కూల్‌కు పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్.సమత, సుమలత దుర్గా, రాధా, జానకి, రమ్య, విజయలక్ష్మి, శంకర్రావు పాల్గొన్నారు

బాపట్ల: పదో తరగతి విద్యార్థులకు క్రిండర్ హిల్ఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి ఉచితంగా అందజేసినట్లు సంస్థ ప్రతినిధి సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం వెదుళ్ళపల్లి ఉన్నత పాఠశాల, వెదుళ్ళపల్లి ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, వివేక విద్యా ఆశ్రమం, పాఠశాలల విద్యార్థులు 185 మందికి ఈ పరీక్షా సామాగ్రిని అందజేశామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జయకుమార్, రజియా, పోతురాజు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: చెరుకుపల్లి మండల విలేకరుల సంఘం "ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్" ఆధ్వర్యంలో కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులకు జామెట్రీ బాక్స్, స్కేలు, పెన్ను అందజేశారు. ఆరుంబాక యేమినేనివారి పాలెం పెట్రోల్ బంక్ అధినేత అంగిరేకుల సాంబశివరావు అట్ట, ఫైలు అందించారు. ఈ కార్యక్రమంలో గోవాడ డిసి అధ్యక్షుడు మొఖమాటం రాధాకృష్ణమూర్తి, టీడీపీ నాయకులు మల్లాది రామకృష్ణ, చెల్లి జ్యోతి రవికుమార్, మండవ తాతాజీ, కార్యదర్శి డోగేంద్ర, ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ వనజాక్షి, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, శేషగిరిరావు పాల్గొన్నారు.



దాతలు అందజేసిన అట్టలతో విద్యార్థులు

శింగరాయకొండ: శింగరాయకొండ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలికలు పరీక్షలు బాగా రాయాలని ఎస్ఐ బి.మహేంద్ర అన్నారు. శనివారం 10వ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థినులకు అట్టలు, పెన్నులు బహూకరించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.రమాదేవి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె శ్రీనివాసులు, హెచ్ఎం అగ్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కార్యదర్శులకు పనిభారం తగ్గించాలి

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్యదర్శులకు పని భారం తగ్గించాలని శనివారం శింగరాయకొండ మండలం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో డి.జయమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ గ్రేడ్-1 నుంచి గ్రేడ్-5 వరకు కార్యదర్శులుగా పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్నామని, గత ప్రభుత్వంలో డీడీఓలుగా ఉంటూ అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగిందని వివరించారు. సచివాలయాల బాధ్యతలు అప్పగించి పని భారాన్ని ఆధారంగా పెంచడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులుగా సచివాలయాల నిర్వహణ బాధ్యతలు రెండు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు సర్వేలతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నామని వివరించారు. ఒత్తిళ్ల తట్టుకోలేక ఆరోగ్యాలు పాడై మరణించిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల అసోసియేషన్ నాయకులు ఎస్.కె మహబూబ్ సుభాని, కె.రామారావు, ఆర్.సైదులు, యు.అరుణకుమారి, ఏ.శ్రీనివాసరావు, పి.సాంబశివరావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదల ఇంటి నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-పర్చూరు

పేదల ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. ఎంపీడీవో సమావేశం హాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుంటున్న పేదలకు ఎస్సీ, బీసీలకు అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న లబ్ధిదారులకు వర్తిస్తుందని అలాగే ఇంటి నిర్మాణాలు ప్రారంభించబోతున్న వారికి కూడా అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రమేష్, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

ప్రజల సమస్యలపై పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాలు కూడా చేయటం తన భాధ్యత అని దళిత బహుజన పార్టీ కార్యదర్శి షేక్ జిలాని అన్నారు. శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలోనే ఎండలు పెరిగి ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. అయితే చీరాల ప్రాంతంలో కార్మికులు, కష్టజీవులు ఎండ ప్రభావానికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొద్దిపాటి ఉపశమనం కోసం తన వంతగా సేవా కార్యక్రమంలో భాగంగా మజ్జిగ ప్యాకెట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటచలపతిరావు, సమర్, అహ్మద్, జానీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించాలి

ప్రజాశక్తి-బాపట్ల

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఛాంబర్‌లో మాట్లాడారు. ఇప్పటికే తమ సిబ్బంది ద్వారా ప్రజల వద్దకు పంపించి ఇంటి పన్నులు, నీటి కుళాయి పన్నులు వసూళ్లు చేస్తున్నామని చెప్పారు. పన్నులు చెల్లించకపోతే బాపట్ల అభివృద్ధిని ప్రజలే అడ్డుకున్న వారు అవుతారని, నూరు శాతం పన్ను చెల్లించాలన్నారు.

దేవస్థానం పునప్రారంభంపై సమావేశం

ప్రజాశక్తి-అద్దంకి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ క్షేత్రంలోని క్షేత్రాధిపతి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంను పునప్రారంభిస్తున్న సందర్భంగా శనివారం సింగరకొండ దేవాలయ ప్రాంగణంలోని కార్యాలయ పరిపాలన భవనంలో వేద పండితులు, ఆలయ పూజారులతో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి ఎం తిమ్మనాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆలయ ఈఓ మాట్లాడుతూ మే నెల 19వ తేదీన చేపట్టబోయే ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి సహకరించాలని కోరారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక డీకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాసవి క్లబ్ పూర్వ ప్రెసిడెంట్, విశ్రాంత ఉపాధ్యాయులు, సిల్వర్ స్టార్ కేసీజీఎఫ్, బొలిశెట్టి శ్రీనివాసరావు బీరువాను బహూకరించారు. కార్యాలయ అవసరాల నిమిత్తం ఒక బీరువాను పాఠశాల హెచ్ఎం షేక్ మహబూబ్ బాషాకి అందజేయడమైనదని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బూర్లె వెంకట చంద్రశేఖర రావు, జోన్ చైర్మన్ బూర్లె సుబ్బారావు, శనగపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉల్లంగుంట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు

ప్రజాశక్తి-వేటపాలెం

పందిళ్ళపల్లి హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు శనివారం ఫేర్‌వెల్ ఫంక్షన్ హెచ్ఎం మెడబలిమి శేఖరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ పూజ నిర్వహించారు. పూర్వ విద్యార్థి అడివీధిపాలెం హైస్కూల్లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఆవుల నరసింహారావు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంటు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించొద్దు

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా ప్రజలందరూ తమ వంతు బాధ్యత వహించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు జీరో వేస్ట్ మార్కెట్ల ఆవిష్కరణ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ' స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ' స్వచ్ఛత దివస్‌లో భాగంగా నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, మేయర్ గంగాడ సుజాతతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత దక్షిణ బైపాస్ రోడ్డు, జిల్లా ఖజానా శాఖ కార్యాలయం సమీపంలో మొక్కలు నాటారు. అనంతరం పిటిసి రోడ్డులో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎబిసి సెంటర్ ప్రాంగణంలో వ్యర్థాలతో ఆకర్షణీయంగా రూపొందించిన పార్కును కలెక్టర్ ప్రారంభించారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ చేస్తున్న విధానాన్ని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్త కూరగాయల మార్కెట్‌లో మెప్మా మహిళలకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గుడ్డలు, జ్యూట్‌తో చేసిన సంచుల వినియోగాన్ని పెంచేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఇతర వ్యర్థాలను కూడా సుందరీకరణ దిశగా వినియోగించుకునేలా దృష్టి సారించామన్నారు. కూరగాయల వ్యర్థాలను కంపోస్టుగా మారుస్తామన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ పరిశుభ్రమైన ఒంగోలు ఆవిష్కరణ లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు నగరంలో గ్రీనరీ పెంచుతున్నట్లు తెలిపారు. ప్లాంటేషన్ కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తద్వారా ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ పై ప్రభుత్వం దష్టి సారించిందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ బ్యాగుల విక్రయాలపై భారీగా జరిమానాలు విధిస్తామన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చట్టం ఉందన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. క్లీన్ అండ్ గ్రీన్ పర్యావరణం కోసం ప్రతినెలా ప్రత్యేక ఇతివత్తంతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వీటిపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలను వివరించారు. చికెన్, మటన్ కోసం దుకాణాలకు వచ్చే ప్రజలు ప్లాస్టిక్ కవర్లు కాకుండా ప్రత్యేకంగా స్టీల్ బాక్సులు తెచ్చుకుంటే వారికి కిలో ధరలో ఐదు రూపాయలు చొప్పున తగ్గించేందుకు దుకాణదారులు ముందు కొచ్చారన్నారు. పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరంపై డిగ్రీ విద్యార్థి శ్రావ్య చెప్పిన మాటలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను ఆలోచింపజేశాయి. అనంతరం మెప్మా మహిళలకు, మార్కెట్‌లో సరుకులు కొనుగోలు కోసం వచ్చిన ప్రజలకు జ్యూట్, బట్టతో చేసిన బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా


జూట్స్ సంచులు అందజేస్తున్న ఎమ్మెల్యే దాచర్ల, కలెక్టర్ అన్సారియా

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ మరియు జిల్లా ప్రత్యేక అధికారి కతిక శుక్లా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ మరియు జిల్లా ప్రత్యేక అధికారి కతిక శుక్లా తెలిపారు. బాపట్ల సూర్యలంక బీచ్‌లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలను జిల్లాలో పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అందులో భాగంగా ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల జయప్రదానికి ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు. పట్టణాలు, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు చేసే విషయంపై మహిళలకు అవగాహన కల్పిం చాలన్నారు. సేకరించిన తడి, పొడి, ప్రమాదకర చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పచ్చదనం పరిశుభ్రతా కార్యక్ర మాల అమలులో ఇప్పటికీ కొంత వెనకబడి ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో సింగపూర్, లండన్ లాంటి దేశాలకు దీటుగా మన రాష్ట్రంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం సూర్య లంక బీచ్‌లో చెత్తా,చెదారాన్ని తొలగిం ారు. విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు, అధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఎస్‌పి తుషార్ డూడి, జేసీ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డిపిఒ ప్రభాకర్, జిల్లా అటవీ శాఖ అధికారి బీమయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ, డిఇఒ పురుషోత్తం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.


బీచ్‌లో చెత్తను తొలగిస్తున్న అధికారులు


మానవహారం నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

పోలీసు ప్రధాన కార్యాలయంలో..

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌పి తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి టిపి.విఠలేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడిషనల్ ఎస్‌పి ఆధ్వర్యంలో ఎఆర్ డిఎస్‌పి విజయసారధి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ మౌలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్‌పి చీపురు చేత పట్టి కార్యాలయ ప్రాంగణంలోని చెత్తను ఊడ్చారు. చెట్లకు పాదులు ఏర్పాటు చేసి వాటికి నీళ్ళ పోశారు. అనంతరం అడిషనల్ ఎస్‌పి మాట్లాడుతూ చెత్తాచెదారం, కాగితాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

ఎన్నెన్నో సమస్యలు...

గ్రామాల్లో..పట్టణాల్లో నివాసప్రాంతాల్లో సమస్యలు కోకొల్లలుగా పేరుకుపోయాయి. ఇవి పెద్దపెద్ద సమస్యలుగా కనిపించకపోవచ్చు. నిత్యం వాటి వల్ల ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిధుల్లేవనే కారణంలో ఏ సమస్య జోలికి వెళ్లలేదు. సంక్షేమ పథకాల అమలు చుట్టూనే చర్చంతా తిరుగుతోంది. ప్రధాన ప్రతిపక్షం కూడా వాటిపైనే విమర్శలు గుప్పిస్తోంది. అయితే అందుకు భిన్నంగా క్షేత్రస్థాయిలో ప్రజానీకం ఎదుర్కొనే ఇబ్బందులు ఏమిటనే కోణంలో నిశిత దృష్టితో సిపిఎం ఈనెల 8 నుంచి ప్రజా చైతన్యయాత్రలు పేరుతో గ్రామాల్లో తిరిగారు. పార్టీ ముఖ్యనేతలు బృందాలుగా ఏర్పడి పట్టణాలు, పల్లెల్లో కలయతిరిగారు.ఎక్కడకు వెళ్లినా జనం సమస్యలతో స్వాగతాలు పలికారు. ఏఊరు వెళ్లినా అది బాగాలేదు..ఇది బాగాలేదంటూ సిపిఎం నేతల ఎదుట సమస్యలు వినిపించారు. వాటి పరిష్కారం కోసం స్థానిక సంస్థలుగానీ, అధికారులు గానీ దృష్టి సారించలేదు. ఫలితంగా అవి ఇప్పటి వరకూ వెలుగులోకి రాలేదు. వేదికలపై వీటిని ప్రస్తావించే నాథుడే కరవయ్యారు.స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా అవినిత్యం ఉండేవేలే అన్నట్లుగా ఉదాసీనంగా వదిలేశారు. పెద్దపెద్ద సమస్యలు మొదలు చిన్నచిన్న సమస్యలు వరకూ వెలుగులోకి వచ్చాయి. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు అనేక సమస్యలు చెప్పారు. ప్యాకేజీలతోపాటు ఎలాంటి సౌకర్యాలు లేని గ్రామాల్లో ఉన్నట్లు వాపోయారు. నడికుడి-కాళహస్తి రైల్వేలైన్‌లో భూములు కోల్పోయిన బాధితులకు పరిహారాలు అందడం లేదు. అవి ఈయాత్రల్లో వచ్చాయి. పట్టణాల్లో ఇళ్లస్థలాలు సమస్యలు అనేక చోట్ల ఉన్నాయి. ఒంగోలులో లబ్ధిదారులకు కాగితాలు ఇచ్చారే తప్ప స్థలాలు చూపలేదు. ఇపుడు రెండు సెంట్లు వ్యవహారం మరుగునపడింది. ఇంకా టిక్కో ఇళ్ళ,కాలువలు, డ్రైనేజీ సమస్య, దోమలు, ఆసుపత్రుల్లో వైద్యుల కొరత, తాగునీటి సమస్యలు, పైపులైన్ల లీకేజీలు, వీధిలైట్లు, వార్డుల్లో దీర్ఘకాలిక సమస్యలు, శ్మశానవాటికలు కబ్జాలు, సాగర్‌కాలువ మరమ్మతులు, గ్రామాల మధ్య వాగులపై చప్టాలు లేకపోవడం, అంతర్గత రోడ్లు సరిగా లేకపోవడం, కూలీలకు ఇబ్బందులు,పంటలకు గిట్టుబాటు ధరలు ఇలా అనేక రకాల సమస్యలు సిపిఎం నేతల యాత్రల్లోప్రస్తావనకు వచ్చాయి. ఎక్కడికక్కడే వాటిని అధికారులు దృష్టికి తీసుకుపోయారు. మీడియాకు వెల్లడించారు. ఇక వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులదే.



రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ప్రతిపక్షం లేదు. అంతా ఏకపక్షమే అన్నట్లుగా సాగుతోంది. ఆరంభంలో వెళ్లిన ప్రతిపక్ష సభ్యులు తర్వాత వెళ్లలేదు. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే కారణంలో వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లడం లేదు. జిల్లాలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు దూరంగానే ఉన్నారు. దీంతో అక్కడ అంతా ప్రభుత్వ జపమే నడుస్తోంది. ఐదేళ్ళలో వైసిపి పాలనపై విమర్శలు చేయడం.. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని దారిలో పెడుతుందంటూ నిత్యం చెప్పడం ఇదే జరుగుతోంది. అన్నిటికీ వైసిపి విధ్వంస పాలన కారణమంటూ నిత్యం ఇదే ప్రధానంగా చర్చ సాగుతోంది. దాన్ని ఎదుర్కొనేందుకు వైసిపి సభ్యులు వెళ్లడం లేదు. దీంతో అంతా ఏకపక్షంగా సాగుతోన్న చర్చ వల్ల ఎవరికి లాభం ఎవరికి నష్టం అనే కోణంలో విశ్లేషణలు జరుగుతున్నాయి. వైసిపి దూరంగా ఉన్నందున పాలకపక్షం చేసే విమర్శలకు బాధ్యత వహించాల్సి వస్తోంది. పాలకపక్షం చేస్తున్న ఆరోపణలకు సమాధానం లేనందున తప్పిదాలుగా అంగీకరించాల్సి వస్తోంది. ఇది వైసిపికే నష్టం. ప్రజల్లోనూ ఒకవైపు వాదనే వెళుతోంది. బడ్జెట్‌లో కేటాయింపులు సరిగాలేక పోయినా ప్రశ్నించే గొంతులు లేకుండా పోయాయి. వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయింపుపై సభలో మాట్లాడే ఎమ్మెల్యేలు లేకుండా పోయారు. జిల్లా సమస్యలపై గళం లేదు. పాలకపక్ష ఎమ్మెల్యేలు సమస్యలపై ఇపుడు మాట్లాడే పరిస్థితి లేదు.వాళ్లే కొన్ని రంగాలపై ప్రశ్నలు వేసుకుని వాళ్లే సమాధానాలు చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో వైసిపి పాలనపై ధ్వజమెత్తుతున్నారు. అసెంబ్లీలో రోజూ ఇదే జరుగుతోంది. ప్రతిపక్షం ప్రజల పక్షాన ఆలోచించాల్సిన అవసరం ఉంది.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ పాల్గొని మొక్కలు నాటడం, ప్లాస్టిక్‌ను వినియోగించ వద్దని ఊకదంపుడు ఉపన్యాసాలు చెబుతున్నారు. ప్లాస్టిక్‌ను నిషేదించాల్సిన ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీల వస్తువులపై మొదట దృష్టిపెట్టాలి. ప్లాస్టిక్ డబ్బాల్లోనే కోకాకోలా,పెప్సీ,ఇతర కార్పోరేట్ కంపెనీలు నీళ్లు, కూల్‌డ్రింక్సు, ఇతర పానీయాలు అమ్ముతున్నాయి. లక్షలాది బాటిళ్ళు జనంలోకి వస్తున్నాయి. తాగి పడేస్తున్నారు. కొన్ని మద్యం బాటిళ్లు కూడా ప్లాస్టిక్‌తోనే తయారు చేస్తున్నారు. మాల్స్‌లో ప్లాస్టిక్ సంచులు రెండు రూపాయలకు అమ్ముతున్నారు. బిల్లుల్లో వీటిని వేస్తారు. వీటిపై దృష్టిపెట్టకుండా ఉపన్యాసాలు, మొక్కుబడి కార్యక్రమాలతో ఉపయోగం ఏమైనా? ఉందా? అనే విషయాన్ని ఆలోచించాలి. కొత్త మార్కెట్‌లో కలెక్టర్ అన్సారియా,ఎమ్మెల్యే దామచర్ల, మేయర్ సుజాత పాల్గొన్న సభలోనే వారి ముందు కిన్లే నీటి బాటిళ్ల పెట్టారు.విమర్శలు రావడంతో మధ్యలో వాటిని తొలగించారు. ముందు కార్పోరేట్ కంపెనీల ఉత్పత్తులకు వినియోగించే ప్లాస్టిక్‌పై దృష్టి సారించాలి. వాటిని నిషేదించాలి. అపుడే తాము చెప్పే మాటలకు ఆచరణ ఉంటుందని పాలకులు గుర్తించాలి.